RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు          చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 109 పేజీలు: 08 శుక్రవారం03 అక్టోబర్2025


# వైద్యరంగంలో అద్భుతం...

ప్రజా గొంతుక డెస్క్ డాక్టర్లే ఆశ్చర్యపోయేలా జరిగిన మహా అద్భుతం. బ్రెజిల్‌లో ఇటీవలె ఓ మగబిడ్డపురుడుపోసుకున్నాడు.పిడికిట్లో పట్టుకొని పుట్టడం ఇప్పుడు వింతగా మారింది. ఎందుకంటే ఆ డివైజ్ మహిళల గర్భాశయంలోకి చొప్పిస్తే 99 శాతం వాళ్లు గర్భం దాల్చరు. కానీ, అలాంటి డివైజ్ ఉన్న గర్భాశయంలోఊపిరిపోసుకోవడమే కాకుండా.. ఏదైతే తన పుట్టుకను ఆపాలనుకుందో దాన్ని పిడికిట్లో పట్టుకొని తల్లి గర్భం నుంచి బయటికి వచ్చాడు. నిజంగా ఇది వైద్యరంగంలో ఒక వింతగా వైద్యులు భావిస్తున్నారు.



# 50 వేలకు మించి నగదు తీసుకెళ్తున్నారా?

ప్రజా గొంతుక డెస్క్ అధికారులు రంగంలోకి దిగి.. ముమ్మర తనిఖీలు ప్రారంభించారు. పోలీసులు, ఆబ్కారీ అధికారులు నేషనల్, రాష్ట్ర, డిస్ట్రిక్ట్ రోడ్ల మీద వాహనాలను నిలిపి సోదాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం రూల్స్ ప్రకారం.. ఒక వ్యక్తి కేవలం రూ.50 వేల నగదు మాత్రమే తీసుకెళ్లేందుకు అనమతిస్తిన్నారు. అంతకన్నా ఎక్కువ డబ్బు తీసుకెళ్తే.. ఆ మొత్తానికి సంబంధించి అధికారులకు సరైన పత్రాలు సమర్పిస్తేనే ఆ మొత్తాన్ని తీసుకెళ్లనిస్తారు. లేదంటే దాన్ని సీజ్ చేస్తారు.



# కేంద్రీయ విద్యాలయాలు వచ్చేస్తున్నాయ్




ప్రజా గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాలకు మొత్తం 8 కొత్త కేంద్రీయ విద్యాలయాలు రానున్నాయి.
తెలంగాణలోనూ 4 కొత్త కేవీలు రానున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలు ఉండగా.. వీటికి తోడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్), ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం చెల్గల, వనపర్తి జిల్లా నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

# 100 రూపాయల నాణెం విడుదల

ప్రజా గొంతుక డెస్క్ భారత ప్రభుత్వం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రూ. 100 నాణెం తపాలా బిళ్లను విడుదల చేసింది.కార్యక్రమం ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగింది. ఈ నాణెం, తపాలా బిళ్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా విడుదల చేశారు. ప్రధాని మోదీ ఈ నాణెం, బిళ్ల ప్రత్యేకతను వివరించారు



# గూగుల్.. ఉద్యోగాలు కుదేల్




ప్రజా గొంతుక డెస్క్ డిజైనింగ్ డివిజన్ లో 100 మందికి పైగా ఉద్యోగులను బయటికి పంపించింది. ఈ తొలగింపులు ఈ వారం ప్రారంభంలోనే జరిగాయి. క్లౌడ్ డివిజన్‌లోని "క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్", "ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్" విభాగాలతో పాటు ఇతర విభాగాలపై కూడా తాజా లేఆఫ్ ప్రభావం పడింది.తాజా లేఆఫ్స్ వేటు పడిన వాళ్లంతా కూడా డేటా, సర్వేలు, రీసెర్చ్ ద్వారా యూజర్ బిహేవియర్‌ను విశ్లేషించి ప్రాడక్ట్ డిజైన్ చేసే ఉద్యోగులే



# భారీగా మావోయిస్టుల లొంగుబాటు..

ప్రజా గొంతుక డెస్క్ చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు 100 మందికిపైగా మావోయిస్టులు ఆయుధాలు వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు.బీజాపూర్ జిల్లాలోని పోలీసు, పారామిలటరీ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన పూనా మర్గం అనే కార్యక్రమంలో భాగంగా వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు సమర్పించి లొంగిపోయారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం03 అక్టోబర్2025





## గాంధీనగర్ ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 2) ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో గాంధీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఒపి రిజిస్టర్ , పరిశీలిస్తూ వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, . ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జ ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి కి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గాంధీ జయంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసత్యం అహింస శాంతి అనే తత్వశాస్త్రంతో భారత స్వాతంత్ర్య ఉద్యమానికి రూపకల్పన చేశారు గాంధీ ఇప్పటికీ ఈ నినాదంతో ఆయన ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అహింసనే ఒక శక్తివంతమైన ఆయుధంగా మార్చి స్వతంత్ర భారతదేశానికి పునాది వేశారు గాంధీ. అలాగే భారతదేశం మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కూడా నేడే భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి దేశ స్వాతంత్ర్య సాధనలో ఆయన చేసిన కృషి మరువలేనిది. జవహర్ లాల్ నెహ్రూకు గాంధీకి శాస్త్రీజీ ప్రియ శిష్యుడు. లాల్ బహదూర్ శాస్త్రీజీని అత్యుత్తమ రాజనీతిజ్ఞునిగా పరిగణిస్తారు. భారతదేశ చరిత్రలో ఆధునిక కాలంలో స్వాతంత్ర్య పొందిన అనంతరం భారత దేశానికి తొలి విజయాన్ని అందించినవారు లాల్ బహుదూర్ శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలకు చెందిన మధిర పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్-సిపిఐ నేతల నివాళి

ప్రజా గొంతుక శంషాబాద్: గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్, సిపిఐ నాయకులు మహాత్మా గాంధీ స్మారక స్థలంలో నివాళులర్పించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ మాట్లాడుతూ, గాంధీ ఆలోచనలు ప్రజల జీవితాల్లో ప్రతిబింబించాలని గుర్తుచేశారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో నాయకులు నజీర్, దేవానంద్, గని భాయ్ ఇతర నేతలతో కలిసి పాల్గొని గాంధీ ఆలోచనల మహత్తును ప్రజలకు తెలియజేశారు.

## ఘనంగా మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి





చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఉన్న రాజీవ్ రాజీవ్ స్మారక్ భవనంలో మహాత్మా గాంధీ జయంతి,లాల్ బహదూర్ శాస్త్రి%జ% జయంతి సందర్భంగా చిత్రపటానికి మరియు గాంధీ పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బ వెంకటయ్య,రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖయ్యూం కార్యవర్గ సభ్యులు నల్ల నరసింహ,చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగదాల రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్.కె జానీ బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామకూరి రాజయ్య,ఆవుల యేసు మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ మున్సిపల్ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి యాదయ్య బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) అక్టోబర్ 2 గురువారం రోజున గాంధీ జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహనికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ పబ్బు అరుణ రాజు గౌడ్. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## శ్రీ శ్లోక స్కూల్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్02 హాలియా లోని శ్రీశ్లోక స్కూల్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్లోక స్కూల్ ఆఫ్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించి వారు మాట్లాడుతూగాంధీ చూపిన సత్యం, అహింస, మార్గమే శాశ్వత శాంతికి పునాది అని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీ ఆలోచనలు అది తరానికి స్ఫూర్తి ఉండాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో స్కూల్ డైరెక్టర్లు , తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 అక్టోబర్ 2025. చెన్నారావుపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లడుతూ మహాత్మా గాంధీ అహింస,సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహానాయకుడు,సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పించడం , మహాత్ముడు చేసిన సేవల తలచుకొవడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్కఅశోక్ యాదవ్ , సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ , అనుముల కుమారస్వామి , సొసైటీ డైరెక్టర్లు జున్నుతుల మహేందర్ రెడ్డి, మాజీ కో- ఆప్షన్ మెంబర్ రఫీ , మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, మాదారపు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, నమిండ్ల సురేష్, మండల కార్యదర్శి సాదునర్సింగ్ రావు, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ , మండల నాయకులు హంస విజయరామ రాజు, ములుక సాంబయ్య కవి, కందకట్ల సాంబయ్య , సాంబయ్య , మేడబోయిన కుమారస్వామి , బాపురావు , మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ , రాకం వేణు , నాంపల్లి శ్రీను, అనుముల అశోక్, జంగలి శ్రీకాంత్, పసునూరి నవీన్, మంద చిన్ను , నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు , మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు , గ్రామ పార్టీ అధ్యక్షులు , మాజీ వార్డ్ మెంబర్లు , మండల నాయకులు , ముఖ్య కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



## షాద్ నగర్‌లో సాండి ఆల్ టీ ఐటమ్స్ స్టోర్ ప్రారంభోత్సవం

ప్రధాన అతిథి: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్. ప్రజా గొంతుక షాద్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో కొత్తగా ప్రారంభమైన సాండి ఆల్ టీ ఐటమ్స్ స్టోర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, యువత తక్కువ పెట్టుబడితో చిన్న వ్యాపారాలు ప్రారంభించి వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందించి వ్యాపారంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని సూచిస్తూ, టీ ఐటమ్స్ యజమాని ఆగిర్ సందీప్ గుప్తాకు శు భాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రేటికల్ నందీశ్వర్, ఈశ్వర్ రాజు, ప్రేమలత యుగేందర్, బిఎస్ సుధీర్, అల్లోల శ్రీనివాస్ గౌడ్, నాయకులు డాక్టర్ చంద్రశేఖర్, నక్కల వెంకటేష్ గౌడ్, ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి, జయంత్ రెడ్డి, దినేష్ సాగర్, అల్లాడ శేఖర్, సుధాకర్, సాయి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 అక్టోబర్ 2025. జాతిపిత చిత్ర పటానికిపూలమాల వేసి నివాళు లు అర్పించిన మండల అధ్యక్షులు సిద్దన రమేష్. మహాత్మా గాంధీ 156 వ జయంతి వేడుకలను చెన్నారావు పేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ మండల నాయకులు కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతిపిత మహాత్ముని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ భారతదేశాన్ని వందల ఏళ్లకు పైగా పరిపాలించిన బ్రిటిష్ వారిని సత్యం అహింస సత్యాగ్రహం అనే నినాదాలతో భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపించి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కల్పించి స్వతంత్రం తీసుకొచ్చిన మహా నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు..మహాత్మా గాంధీ చూపిన మార్గం భవిష్యత్తు తరాలకు ఆదర్శమని ప్రపంచం భారతదేశాన్ని శాంతియుత దేశంగా చూడడానికి కారణం మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా విధానమేనని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ , జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబొయిన రమేష్, యాదవ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు మల్లారెడ్డి , ఈర్య నాయక్ ,మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న , కోశాధికారి చిప్ప లక్ష్మణ్ , ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమార స్వామి, మాజీ ఉప సర్పంచ్ కాసాని రమేష్ , బొంత శ్రీను, కుండే కుమార స్వామి, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ , యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తప్పేట వెంకటేశ్వర్లు, నాయకులు ఖాదర్ పేట గ్రామాల అధ్యక్షుడు మహేందర్, మాజీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, పెండ్లి రాజేందర్, కందిక సునీల్, హంస భద్రయ్య, కొమురయ్య, ఇంద్రయ్య యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు కుండే రవి తదితరులు పాల్గొన్నారు.



# పాపయ్యపేటలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 అక్టోబర్ 2025. చెన్నారావుపేట మండలం లోని పాపయ్య పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో  గాంధీ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళు లర్పించిన గ్రామ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య, సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు  మరియు గ్రామ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య గారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ  మన జాతికి స్వాతంత్ర్యాన్ని అందించిన గొప్ప నాయకుడని , ఆయన చూపిన సత్యం, అహింస, సహనం అనే విలువలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని , స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగం, నిర్భయత, నిరాడంబర జీవనశైలి తరతరాలకు ప్రేరణ అని ,  కలలలోని గ్రామ స్వరాజ్యం, సమానత్వం, సామాజిక న్యాయం  మనం ఎల్లప్పుడూ ఆచరణలో పెట్టుకోవాల్సిన మహత్తర సిద్ధాంతాలని , యువత గాంధీ ఆలోచనలను అనుసరించి దేశ నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు.  ఈ కార్యక్రమంలో  పాపయ్యపేట ఉమ్మడి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,  పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు , మాజీ ఉప ఉప సర్పంచ్ మాజీ వార్డ్ మెంబర్స్ ,  గ్రామ యూత్ అధ్యక్షులు నాయకులు , ఎస్టీ సెల్ నాయకులు ,  ఎస్సీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల మహెూత్సవాలు ఘనంగా వేడుకలు

ప్రజా గొంతుక వరంగల్రాష్ట్రీయ స్వయంసేవక్  సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా నేడు రాధాకృష్ణ ( మహేశ్వరీ) గార్డెన్స్ లో జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీ బోయిడి ప్రసాద్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోపన్యాసం చేశారు.తదనంతరం వక్త గా విచ్చేసిన %తీం౦% తెలంగాణ ప్రాంత కార్యవాహ్ గారు శ్రీ కా రమేష్ గారు మాట్లాడుతూ సంఘ్ ఏర్పాటు ఎలా ఏ పరిస్థితిలో జరిగింది తెలుపుతూ కొందరు పిల్లలతో నాగపూర్ లో ప్రారంభ అయి నేడు ప్రపంచ వ్యాప్తి ఎలా అయ్యిందో తెలిపారు.వ్యక్తి నిర్మాణం ధ్యేయంగా,దేశాన్ని శ్రేష్ఠ స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా నేటి వరకుపనిచేస్తూ వచ్చింది.మూడు సార్లు నిషేధం విధించినా ఎలాంటి తప్పు చెయ్యని సంఘం దేశ సేవలో నిత్యం శ్రమిస్తూనే ఉంది.%తీం౦% యుద్ధాల సమయంలో,ప్రకృతి విపత్తులో, కరోనా సమయంలో ఏ విధంగా పౌరుల సేవ చేసిందో వివరించారు. అంతే కాకుండా కార్మిక,కర్షక,విద్య,ఆధ్యాత్మిక,పౌర ఇలా సుమారు 50 రంగాలలో ఎందరో కార్యకర్తల్ని తయారు చేసింది.ఈ వంద సంవత్సరాలను కేవలం ఉత్సవం గా జరుపుకోకుండా పంచ్ పారివర్త అను ఐదు ముఖ్య సిద్ధాంతాలను కర్తవ్యంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పౌర నియమాలను పాటించుట,రాజ్యాంగాని ఆచరించుట,పర్యావరణ హితమైన పద్ధతులు పాటించుట,కుటుంబ విలువలను పెంపొందించుట,ప్రతి స్వయంసేవక్ ఒక చెట్టునైనా నాటాలని,స్వదేశీ వస్తువులను ఉపయోగించి భారత ఆర్థిక వ్యవస్థను మెరుగు పర్చాలని,సామాజిక సమరసతను పాటించాలని వారు పిలుపునిచ్చారు



# ఆధ్వర్యంలో మహాత్ముని జయంతి కార్యక్రమం.

జాతిపిత మహాత్మా గాంధీ 156 వ  భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం (ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్.)అక్టోబర్ 2జయంతి సందర్భంగా అశ్వాపురం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మహాత్ముని చిత్రపటానికి  పూలు చల్లి నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో మహాత్ముని సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రపంచ దేశాలు సైతం గాంధీగారి సేవలను గుర్తించి వారి అధికార ప్రాంగణాలలో ఆయన విగ్రహాలు పెట్టిన విషయం  భారత జాతి గర్వించదగినదన్నారు. ఈ కార్యక్రమంలో  మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య తో పాటు సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,  ఓరుగంటి రమేష్ బాబు, బట్టా సత్యనారాయణ, కాక రాములు, పోడియం అనిల్, వంకా సత్యనారాయణ, ఆవుల రవి, తూము వీరరాఘవులు, తెల్లం వీరభద్రం, తోట సత్యనారాయణ, కుంజా భాస్కర్, గాదె ప్రతాపరెడ్డి, గొల్లపల్లి నరేష్ కుమార్,మట్టా వీరభద్రారెడ్డి, మేకల అంజిబాబు, రావులపల్లి నరసింహారావు, జిమ్మా జంపయ్య, గుడ్ల వెంకన్న, వేముల విజయ్, హర్ష నాయక్  తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు.కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి (మల్లాపూర్ డివిజన్) ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ నందు మన జాతిపిత మహాత్మ గాంధీ156వ జయంతి సందర్భంగా ఓల్డ్ మల్లాపూర్ లోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి . అనంతరం దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సత్యం అహింస అనే ఆయుధంతో భారతదేశ స్వతంత్ర సందర్భంలో ముందుండి నడిపించి గొప్ప వ్యక్తి మాత్మ ఇంకా ఈ కార్యక్రమంలో చిగుళ్ల శ్రీనివాస్  రాపోలు సతీష్, తండా వాసు దేవ గౌడ్, యెడల మల్లేష్, ఉపేందర్ రావు, ప్రకాష్, ఉస్మాన్, మల్లేష్, శ్రీశైలం శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



వలిగొండ ప్రజా గొంతుక మహాత్మా గాంధీ జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డిగురువారం ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూమహాత్మా గాంధీ అహింస సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారత వానికి స్వేచ్ఛ స్వాతంత్ర ప్రసాదించిన మహా నాయకుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం కలిగి ఉండాలి.



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 2 )గురువారం మెదక్ గాంధీనగర్ లో హనుమాన్ టెంపుల్, దసరా సందర్భంగా దుర్గామాత ఆలయాన్ని కలెక్టర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వేద పండితులు గౌరవప్రదంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.గాంధీనగర్ ఆంజనేయస్వామి, కనకదుర్గ మాత స్వామి ఆలయంలో, మెదక్ రామాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మెదక్ కలెక్టర్  రాహుల్ రాజ్ సతీసమేతంగా పాల్గొని ఆలయ సాంప్రదాయం ప్రకారం పూజలో పాల్గొని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుర్గామాత, దివ్యానుగ్రహంతో జిల్లాలో ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని, కోరుకున్నట్లు వివరించారు.

# చెన్నూరు గ్రామంలో మెరిసిన విద్యా కుసుమాలు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కల్లూరు మండలం చెన్నూరు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన కంచిపోగు రాములు – సుశీల దంపతుల కుమారుడు కంచెపోగు వంశీ ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఎగ్జామ్ పరీక్ష ఫలితాలలో ఎంపీడీవో గా సెలెక్ట్ అయినారు.. అదే గ్రామానికి చెందిన కంచెపోగు ఆనందరావు కృష్ణవేణి దంపతుల కుమార్తె కంచి పోగు సుష్మా ఆల్ ఇండియా లెవెల్ లో జరిగిన నీట్ ఎగ్జామినేషన్లో గవర్నమెంట్ కాలేజీలో ఫ్రీ %వీదీదీూ% సీట్ సాధించినందుకు గాను వారి ఇరువురిని స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లూరు మండలం అధ్యక్షులు చెన్నూరు గ్రామ సొసైటీ చైర్మన్ పాలేపు రామారావు ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ కాలనీకి మరియు వారు చదువుకున్న స్కూల్ మరియు కాలేజీలకు మరియు వారి కుటుంబ సభ్యులకు మంచి పేరు సాధించి పెట్టిన వారి ఇరువురుని గుర్తించి మధిర నియోజకవర్గం ప్రజా గుంతక న్యూస్ పేపర్ ఆర్ సి ఇంచార్జ్ ఇరుగు పుల్లారావు మరియు చాట్ల వినోద్ కుమార్ వారి ఇరువురిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో... మోదుగు నాగరాజు,కంచెపోగు వెంకటేష్, కంచెపోగు కిరణ్, మోదుగు ఉపేందర్, కంచెపోగు రవి,కంచచెపోగు కాటయ్య, చాట్ల ప్రభాకర్, మరియు వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్ లను ఓపెనింగ్ సేసిన ఎమ్మెల్యే శంకరయ్య సారు

## షాద్ నగర్‌లో 6 అంబులెన్స్‌ల ప్రారంభం: పేదలకు ఉచిత అంబులెన్స్‌ల సేవలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డాక్టర్ రామ్ రాజ్ పాల్గొని దసరా సందర్భంగా సేవలందించారు ప్రజా గొంతుక, షాద్ నగర్:దసరా పండుగను పురస్కరించుకొని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు లీమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ కలిసి షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల పేద ప్రజలకు సేవలందించడానికి 6 కొత్త అంబులెన్స్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలకు అంబులెన్స్‌లు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయని, అత్యవసర పరిస్థితుల్లో ఒక్క పైస కూడా ఖర్చు లేకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. పేదల ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు.అలాగే, డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ, లీమ్స్ హాస్పిటల్ పేదలకు వైద్యసేవలను ఉచితంగా అందించడం, అంబులెన్స్‌లను సౌకర్యవంతంగా అందించడం తమ ప్రత్యేక కర్తవ్యం అని చెప్పారు. పేదల ఆరోగ్యమే ప్రధానమని, ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డాక్టర్ రామ్ రాజ్ గుర్తు చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డాక్టర్ రామ్ రాజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# విద్య నిధి పౌండేషన్ ను

## ఆవిష్కరించిన ఎస్సీ కాలనీ విద్యావంతులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:02 హాలియా లోని మూడో వార్డు ఎస్సీ కాలనీ లో అల్యూమిని మీట్ నిర్వహించి ,విద్య నిధి పౌండేషన్ ను ఆ కాలనీ విద్యావంతులు డా బద్దేపాక ప్రసాద్, కాలేజ్ లెక్చరర్ పోలే రాంబాబు, లైన్ మెన్ కటికర్ల సైదులు, గోపాల నరేష్ (సాఫ్టవేర్) జర్మనీ  ఆధ్వర్యంలో ఈ రోజు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్య నిధి పౌండేషన్ చదువుకునే పేద విద్యార్థులకు మాత్రమే సహాయపడుతుందని , వారి ఉన్నత చదువులకు ఆర్థిక స్తోమత లేని వారిని గుర్తించి అందుకోవడమే కాకుండా, సమ్మర్ క్యాంపులు నిర్వహించి వారిలోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా ఉన్నత చదువుల కోసం వివిధ రాష్ట్రాలలోని యూనివర్సిటీలలో సీటు పొందే విధంగా విద్యార్థులను తయారు చేసి వారికి అయ్యే ఖర్చులలో భాగంగా కొంత వరకు ఈ విద్య నిధి పౌండేషన్ భరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పేద మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల పిల్లలు, విద్యకు దూరం అయ్యి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను చిన్న భిన్నం చేసుకుని, చిన్న వయసులోనే బంగారం లాంటి భవిష్యత్ ని నాశనం చేసుకుంటున్నారని, దానికి కారణం తల్లిదండ్రులు చదువులేని వారు కావడంతో వారి పిల్లలకు చదువుపై ్ఞనాన్ని ఎవరు చెప్పకపోవడం తోనే, వారు చదువు మధ్యలోనే ఆపేసి చెడు వైపు వెళుతున్నారు అని, అలాంటి వారిని మా పౌండేషన్ తరుపున మోటివేషన్ చేసి, క్యాంపులు నిర్వహించి వారు చదువుకొని మంచి ఉద్యోగాల వైపు, ప్రపంచంతో పోటీ పడేటట్లు చేయడమే మా లక్ష్యం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు పీహెచ్ డీ,శ్రీ డా,, బద్దేపాక ప్రసాద్, జూనియర్ లెక్చరర్.శ్రీ పోలే రాంబాబు , మరియు కాలనీ వాసులు కటికర్ల కొండలు, బొంగరాల యేసురాజు, మద్దుమడుగు మార్క్, బుర్రి మొగలయ్యా, బొంగరాల మొగలయ్య, పోతులపల్లె రవిశంకర్, చిన్న, నరసింహ, కాశయ్య, సంతోష్, గౌతమ్, చందు, మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# చెన్నారం గ్రామంలో ఘనంగా విజయదశమి వేడుకల



ప్రజా గొంతుక వర్ధన్నపేట వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ అన్నంలేని అప్పారావు గారు మాజీ సర్పంచ్ పొనుగంటి భాస్కరరావు మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జగోపాల్ రావు మాజీ ఎంపీటీసీ బర్ల బాబు గారు మాజీ సర్పంచ్ సిందం లక్ష్మీనారాయణ గారు మరియు అన్ని కులాల పెద్దలు అన్నం లేని రంగారావు గారు మంద ధర్మయ్య గారు మంద రమేష్ గారు  కత్తి నరేందర్ గారు జనగాం చిన్న యాకయ్య గారు గొర్రె ఓదెలు గొర్రె భాస్కర్ పెండ్యాల దేవేందర్  పెండ్యాల ఐలయ్య జనగాం వెంకటేష్ కత్తి రాజ్ కుమార్ పెండ్యాల కరుణాకర్ మడిపల్లి రాజమౌళి పిన్న భాస్కర్ ఉపేందర్ సంజీవ పైడి రాకేష్ రవి శ్రీనివాస్ తదితరులు అన్ని కులాల పెద్ద మనుషులు మరియు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున విజయదశమి వేడుకల్లో పాల్గొనడం జరిగినది

# మహనీయులకు ఘన నివాళులు ...



మనోహరాబాద్ 2అక్టోబర్(ప్రజా గొంతుక) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతులను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి,లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశానికి చెందిన ఇద్దరు గొప్ప వ్యక్తులు జాతిపిత మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారు అందించిన సేవలను స్మరించుకోవాలని,సమాజ మేలు కోసం వారి ఆదర్శాలు,ఆలోచనలు మన దేశం పురోగతికి వేసే ప్రతి అడుగులో శాశ్వతంగా ప్రతిధ్వనిస్తాయన్నారు.లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానమంత్రిగా తన పదవీకాలంలో అనేక ముఖ్యమైన దేశీయ విధానాలు,సంస్కరణలను ప్రవేశపెట్టారని,పేదరిక నిర్మూలన,వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం,ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని ప్రోత్సహించడంపై ఆయన దృష్టి సారించారన్నారు.శాంతి మనిషిగా లాల్ బహదూర్ శాస్త్రి పేరుపొందారని వారు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మండలం సేవా పక్వాడ్ కన్వీనర్ కొల్తూరి నరేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి,సాధు సత్యనారాయణ ముదిరాజ్,మండల నాయకులు వర్గంటి మురళి,వీరబోయిన నాగేష్,ఎర్ర కృష్ణ, చాపల విజయ్ ముదిరాజ్,రితేష్ ముదిరాజ్, రచ్చ శ్రీకాంత్,వడ్ల ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో నిలిచిని నాయకుడు దామోదర్ రెడ్డి



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి(73) మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల గుండెల్లో దామోదర్ రెడ్డి చెరగని ముద్ర వేశారని,ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీతో దామోదర్ రెడ్డి ది విడదీయరాని బంధం అని,దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు తీరని లోటని అన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, దామన్ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నాడు.

# సజ్జన సమాజ్ ఇంటర్నేషనల్,ఆధ్వర్యంలో జాతీయ నాయకులజయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమహాత్మా గాంధీ 156వ జయంతి %–% లాల్ బహాదూర్ శాస్త్రి జయంతి %–% దసరా ఫ్యూచర్ లీడర్స్ క్యాంప్ ముగింపు వేడుకస్థానిక సజ్జన సమాజ్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో జాతి పితామహుడు మహాత్మా గాంధీ




156వ జయంతి మరియు భారత మాజీ ప్రధాన మంత్రి లాల్ బహాదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఆచార్య యమ్.ఎ. అభిలాష్ మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస, సేవ అనే మహత్తరమైన విలువలను ఆచరణలో పెట్టి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టారని, లాల్ బహాదూర్ శాస్త్రి "జై జవాన్ %–% జై కిసాన్" అనే నినాదంతో దేశాన్ని ఐక్యతా శక్తితో ముందుకు నడిపించారని అన్నారు. ఇద్దరు మహనీయుల జీవితం నేటి యువతకు ప్రేరణ అని తెలిపారు.అదేవిధంగా, సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు జరిగిన దసరా ఫ్యూచర్ లీడర్స్ రెసిడెన్షియల్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ వారికి సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సజ్జన సమాజ్ ఇంటర్నేషనల్ సభ్యులు పావని, దేవి, ధీరజ్ రకీబ్, బాషా సఫియ అఖిల్,%శ్రీ% అర్జున్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# జెస్సి పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనంలో అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర రూరల్ పోలీస్ స్టేషన్లో వర్క్ చేస్తున్న కానిస్టేబుల్ కోట ధర్మ గ్రేసీ దంపతుల కుమార్తె కోట జెస్సి పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు ముందుగా కేక్ కట్ చేసి అనంతరం అన్న వితరణ చేసినారు.కోట జెస్సి నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, నీవు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము ఈ కార్యక్రమంలో జెస్సీ తమ్ముడు జోయల్ డేవిస్ మరియు ధర్మా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.ధర్మ– గ్రేసీ జెస్సి పుట్టినరోజు సందర్భంగా మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర.లి 8328226423 9000328300

# మహానీయులకు నవాళు లర్పించిన కల్పనా యాదవ్




చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో సేవాపక్షం – 2025 చౌటుప్పల మున్సిపల్ 3 వ,వార్డు (బూత్ నెంబర్ 28,29) జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని, అదేవిధంగా భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆ యొక్క మహనీయులకు చౌటుప్పల బిజెపి పుర ప్రముఖులు నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏస్ వి డిజైన్ స్టూడియో ప్రారంభోత్సవం పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ మెయిన్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ వి డిజైన్ స్టూడియో ఇంటీరియర్స్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రారంభించడం జరిగినది. అనంతరం స్టూడియో నిర్వాహకులు మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీ.శే.దశరథ్ కుమారుడు సాయి వరుణ్ కి శుభాకాంక్షలు తెలియజేసారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి



ఫాస్ట్ ట్రాక్ వాచ్ స్టోర్ దుకాణం ప్రారంభం ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 2)సూర్యాపేట: వినియోగదారుల మన్ననలు పొందాలని గంధం శ్రీనివాస్ సుధా అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఫాస్ట్ ట్రాక్ స్టోర్ వాచీ ల దుకాణం ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.గత 24 సంవత్సరాల నుంచి వాచీల దుకాణాలను నిర్వహిస్తున్నామని ఉభయతెలుగు రాష్ట్రాల లోని హైదరాబాద్, విజయవాడ 2, వైజాగ్, గుంటూరు, సూర్యాపేట బ్రాంచ్ ఆరోదని వినియోగదారులు ఆదరించాలని ఆకాంక్షించారు.ఈనెల 2నుంచి 5 వరకు టైటాన్, ఫాస్ట్ ట్రాక్,టైమెక్స్,ఫాజిల్,క్యాషియో,సోనాటా, వాచీలపై 20శాతం రాయితీ కలదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గంధం వెంకట అప్పారావు ప్రజ్ఞ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి సందర్బంగా వైభవంగా శమీ పూజా



చౌటుప్పల్బీ (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో విజయదశమి సందర్భంగా శమీ పూజ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు శమీ పూజలో పాల్గొన్నారు.అనంతరం దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిల్లా మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గుర్రం వెంకటేశం,వర్కాల రవి, తొర్పునూరు నరసింహ,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్, మొగుధాల రమేష్ గౌడ్,గుజ్జుల సురేందర్ప్ రెడ్డి,చింతల రవీందర్ రెడ్డి,నాగరాజు,మునుకుంట్ల సత్యనారాయణ, చింతకింది అంజయ్య, తాడూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# విజయ దసరా మహొత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్




ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ డివిజన్ కె ఎల్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో బెంగాలీ ఆనందో ఉత్సవ్ సంఘా ఆధ్వర్యంలో దసరా మహొత్సవాలు ఘనంగా జరిగాయి. నీ దశ మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా చెడుపై విజయం సాధించినట్లుగానే మీయొక్క దైనందిక జీవితాలలో విజయం సాధించాలనిసుఖసంతోషాలతో సిరిసంపదలతో, ఉండాలని దుర్గాదేవినివేడుకుంటున్నాను అని అన్నారు.ఈకార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి



ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 2)సూర్యాపేట: అహింస, శాంతియుత, సత్యాగ్రహ, పద్ధతుల ద్వారా దేశానికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన మహనీయులు జాతిపిత మహాత్మాగాంధీ అని, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మిర్యాల సుధాకర్ అన్నారు. రెండు శతాబ్దాల బ్రిటిష్ వలస పాలన వ్యతిరేకంగా పోరాడిన ఘనత మహాత్మా గాంధీ కే దక్కిందన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నిరు పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ గుండా లక్ష్మయ్య, ట్రెజరర్ అనంతరావు, ఆర్సీ రీజినల్ చైర్మన్ కొండ సంతోష్, పెండెం చంద్రశేఖర్, హరిబాబు, యాదా కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# కన్నారం గ్రామంలో ఘనంగా విజయదశమి వేడుకలు



కౌడిపల్లి అక్టోబర్ 02 ప్రజా గొంతుక మెదక్ జిల్లా,కౌడిపల్లి మండలం, కన్నారం గ్రామంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా గ్రామ ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి స్నానాలు ఆచరించి కొత్త దుస్తులు ధరించి భక్తి శ్రద్దలతో మొదటగా తమ ఇంటి దైవమైన పెద్దలకు (పూర్వికులకు) నైవేద్యలు సమర్పించారు. అనంతరం పాలపిట్టను దర్శించి వరి కర్రలు తెచ్చి ఆలయంలో పూజలు నిర్వహించి ఇంటి గుమ్మాలకు వేలాడ కట్టారు. అనంతరం గ్రామ చావిడి వద్దకు అందరు చేరి జెండాను ఆవిష్కరించి డప్పు వాయిద్యాలతో జంబీ చెట్టువద్దకు చేరి పూజలు నిర్వహించి బంగారంగా భావించే జంబీ ఆకులను తెచ్చి అందరూ ఒకరికొకరు అందిస్తూ అలై బలై తీసుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, నాయకులు, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాబోవు జడ్పిటిసి ఎంపీటీసీ

ఎన్నికల్లో భాగంగా నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంమండల ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 2 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వీయ దరఖాస్తులు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అశ్వాపురం జడ్పిటిసి గా మల్లెలమడుగు గ్రామానికి చెందిన అశ్వాపురం మండలం కాంగ్రెస్ ట్రెజరర్ అయినటువంటి (ఆటో నరసింహారావు) పద్దం నరసింహారావు అశ్వాపురం వన్ ఎంపీటీసీగా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయినటువంటి చంచల రాము వారి దరఖాస్తులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే మోషన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొడ్లనాగేశ్వరరావుఓరుగంటి రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## విజయదశమి సందర్భంగా

### శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ కార్యక్రమం



వెంకటాపురం అక్టోబర్ (2) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల,కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈరోజు అంగరంగ వైభవంగా శ్రీ శ్రీనివాసుని పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం వెంకటాపురం లో జరిగింది.తదుపరి జమ్మి సందర్భంగా గ్రామ శివారులో ఉన్న జమ్మి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రజలకు కనులు పండగ జరిగింది.

## విజయదశమి వేడుకలలో పాల్గొన్న ఆకుల ఇంద్రసేనారెడ్డి



చౌటుప్పల్ బీ (ప్రజా గొంతుక న్యూస్ )చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా గ్రామ ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి స్నానాలు ఆచరించి కొత్త దుస్తులు ధరించి భక్తి శ్రద్దలతో మొదటగా తమ ఇంటి దైవమైన పెద్దలకు (పూర్వికులకు) నైవేద్యలు సమర్పించారు. అనంతరం పాలపిట్టను దర్శించి వరి కర్రలు తెచ్చి ఆలయంలో పూజలు నిర్వహించి ఇంటి గుమ్మాలకు వేలాడ కట్టారు. అనంతరం అందరు జెండాను ఆవిష్కరించి డప్పు వాయిద్యాలతో జంబీ చెట్టువద్దకు చేరి పూజలు నిర్వహించి బంగారంగా భావించే జంబీ ఆకులను తెచ్చి అందరూ ఒకరికొకరు అందిస్తూ అలై బలై తీసుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధి పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



### దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం.(ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్) 2 శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసి డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య , అశ్వాపురం మండలం పొంగులేటి నన్న సైన్యం అధ్యక్షుడు ముత్తినేని వాసు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వంత గ్రామం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురంలో మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ముత్తి నేని వాసు